ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 30 జనవరి , 2026 | పేజీలు : 06



వివరాలు మెయిన్‌లో

కార్మిక హక్కులకు ఎఐటియుసి అండ....

# అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలి

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలపై గురువారం ఆయన సూర్యాపేట జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని తన ఛాంబర్లో అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28 నుండి 30 వరకు నామినేషన్ల స్వీకరణ, 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణ, ఫిబ్రవరి 11న ఉదయం 7 నుండి సాయంత్రం 5 గంటల వరకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్, ఫిబ్రవరి 13న ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతాయని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రోజు నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి వెంటనే అమలులోకి వచ్చిందన్నారు. అందువలన రాజకీయ పార్టీలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని కోరారు. శుక్రవారం నామినేషన్లకు చివరి రోజు అయినందున పెద్ద మొత్తంలో నామినేషన్లు వేసే అవకాశాలున్నందున ఆయా పార్టీల వారు వారి తరపున నామినేషన్ కేంద్రాల వద్ద ప్రత్యేకంగా ఒక మనిషిని ఏర్పాటు చేసి నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసుకునే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు ఓటు వేసే విషయంలో ప్రభుత్వం తరపున అవగాహన కల్పిస్తామని, అలాగే రాజకీయ పార్టీలు సైతం అవగాహన కల్పించాలన్నారు. వేసిన ఓట్లు చెల్లుబాటు అయ్యేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని వివరించారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు ఎన్నికల వ్యయం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి తదితర అన్ని అంశాలపై అవగాహన కలిపిస్తామని, పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన తేదీలను త్వరలో ప్రకటిస్తామని, జిల్లాలో ఓట్ల లెక్కింపుకు సూర్యాపేటలోని ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదనపు కలెక్టర్ సీతారామారావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు పాటించవల్సిన నియమ నిబంధనలు, ఇతర అంశాలను తెలియజేశారు. జిల్లాలో అన్ని మున్సిపాలిటిలలో 2లక్షల26వేల 586 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఇందుకు గాను 141 వార్డులలో, 372 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. 57 మంది రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించి శిక్షణ ఇచ్చామని, నోడల్ ఆఫీసర్లను, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలన్నింటిని ఏర్పాటు చేశామని వెల్లడించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ నామినేషన్ ఫారంలో పోలింగ్ బూత్ నంబరు ఉండాలని, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో విశాలంగా ఉండేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నుండి చకిలం రాజేశ్వరరావు, బిజెపి నుండి హబీబ్, బిఎస్‌పి నుండి స్టాలిన్, సిపిఎం గోపి, వైఎస్ఆర్‌సిపి నుండి రమేష్, బిఆర్ఎస్ నుండి కరుణాకర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ సంతోష్ కిరణ్ పాల్గొన్నారు.



## నేడే నామినేషన్ దాఖలుకు చివరి గడువు

### రెండోరోజు 597 నామినేషన్ దాఖలు

### నల్లగొండ కార్పొరేషన్‌కు 168,చిట్యాల53 ,చండూరు33 ,దేవరకొండ90, హాలియా40,నందికొండ 33, మిర్యాలగూడ 180

**ప్రజాపక్షం/నల్లగొండ :** జిల్లాలో మున్సిపల్,కార్పొరేషన్‌లో 162 వార్డులకు ఎన్నికలో పోటీచేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి శుక్రవారం చివరి గడువు మిగలిఉంది .నామినేషన్ ప్రక్రియ మొదటి రోజు జిల్లాలోని ఒక కార్పొరేషన్,ఆరు మున్సిపాలిటీలో 44నామినేషన్ దాఖలు అయ్యాయి.రెండో రోజు గురువారం పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేయడానికి పోటీపడ్డారు. ఆయా రాజకీయ పార్టీల నుండి అభ్యర్థులుగా ప్రకటించడంతో మరింత ఉత్సాహంతో నామినేషన్ దాఖలు చేశారు.నల్లగొండ కార్పొరేషన్‌లో48 డివిజన్లకు గాను168,మిర్యాలగూడలో48 వార్డులకు గాను 180,దేవరకొండలో 20 వార్డులకు గాను 90,నందికొండలో 12 వార్డులకు గాను33, చిట్యాలలో 12 వార్డకు గాను 53,చండూరులో 10 వార్డులకు గాను33,హాలియా12వార్డులకు గాను 40నామినేషన్లు దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్రశేఖర్ వెల్లడించారు.

## కోదాడ మున్సిపాలిటీలో 49 నామినేషన్లు స్వీకరణ

**ప్రజాపక్షం/కోదాడ:** మున్సిపాలిటి ఎన్నికలను పురస్కరించుకుని గురువారం కోదాడ మున్సిపాలిటిలో 49 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి 11, బిఆర్ఎస్ నుండి 18, తెలుగుదేశం పార్టీ నుండి 6, బిజేపి నుండి 5, స్వతంత్ర్య అభ్యర్థులు 9 మందిని కలుపుకుని మొత్తం 49 నామినేషన్లు దాఖలయ్యాయి. మొదటి రోజుతో కలుపుకుని 50 నామినేషన్లు దాఖలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రమాదేవి వెల్లడించారు.

## దేవరకొండ మున్సిపాలిటీలో 89 నామినేషన్లు

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మున్సిపాలిటి ఎన్నికల్లో భాగంగా మొదటి, రెండవ రోజుతో కలిపి గురువారం 89 నామినేషన్లు దాఖలైనట్లు దేవరకొండ మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ గురువారం తెలిపారు. 28, 29 తేదిలలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల పర్వాన్ని ఏర్పాట్లను దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, తహశీల్దార్ మధుసూధన్‌రెడ్డిలు పరిశీలించారు.





వివరాలు మెయిన్‌లో

## ఆరు మున్సిపాలిటీల్లో గెలుపే లక్ష్యం!

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ధీమా

### కాంగ్రెస్, సిపిఐ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని

### ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా బూత్ స్థాయి నుంచి పనిచేయాలని పిలుపు

# గట్లమల్లేపల్లిలో వందల ఏండ్ల క్రితం నిర్మించిన పురాతన బురుజు



**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని గట్లమల్లేపల్లి గ్రామంలో వందల ఏండ్ల క్రితం నిర్మించిన పురాతన బురుజు యిది.ఇది ఒక అంతస్తు మేర బలమైన రాతి కట్టడం ఆపై రెండు అంతస్తులు మట్టితో నిర్మించబడింది. గ్రామ చరిత్రకు ఆనవాళ్లుగా నిలిచి ఉంది. స్వాతంత్ర్యం రాకముందు తమ గ్రామాన్ని కాపాడుకునేందుకు గ్రామస్తులు శ్రమకోర్చి బురుజును నిర్మించుకున్నారని చెపుతున్నారు.గ్రామంలోకి అక్రమ చొరబాటుదారులు రాకుండా రాత్రివేళల్లో కాపలా ఉండేందుకు బురుజులను వినియోగించుకొని నిఘా పెట్టేవారట..తుపాకులు,తదితర ఆయుధాలు ధరించి కాపలా కాసేవారని కూడా చెబుతున్నారు.ఇతరులు ఎవరైనా గ్రామంలోకి అక్రమంగా వస్తున్నట్లు తెలిస్తే వెంటనే ప్రజలకు సమాచారం అందించేవారు. దాడులు చేసేందుకు వచ్చినా లేక దొంగతనానికి వచ్చినా కూడా వారికి ఇట్టే తెలిసిపోయేదట.దీంతో వారు చాకచక్యంతో సమస్యనుపరిష్కరించేవారట.వారిని పట్టుకొని కఠినంగా శిక్షించేవారట. ప్రజలు బయటకు వెళ్లాలన్నా,బయటి వారు లోపలికి రావాలన్నా బురుజు వద్ద ఉండే కాపలాదారులకు ముందస్తు సమాచారం అందించాలి. వారి నిర్ణయంతోనే అంతా జరిగేదని పెద్దలు చెప్పగా విన్నామని సీనియర్ సిటిజన్లు అంటున్నారు.ఈ గ్రామము నైజాం పాలనలో రెవెన్యూ హల్కాగా ఉండి 1985 లో మండల వ్యవస్థ ఏర్పాటు జరిగే వరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సర్కిల్ గా కొనసాగిందని తెలిపారు.కాలక్రమేణా పాత కట్టడాలు దెబ్బతిని శిథిలావస్థకు చేరుతున్న విధంగానే గ్రామంలో ఉన్న పురాతన బురుజు కూడా పడిపోవడం మొదలైందని చెప్పారు.పూర్తిగా తొలగించకుంటే ప్రమాదం సంభవించే పరిస్థితి ఉందని తొలగిస్తే ఏమౌతుందో అనే సెంటిమెంట్ ప్రస్తుతం తరం ప్రజల్లో నెలకొని ఉంది.



## కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా పసుల సైదులు నియామకం

**ప్రజాపక్షం/పాలకవీడు:** కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా పసుల సైదులు నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాలోతు బుజ్జిమోతిలాల్, మాజీ ఎంపిపి గోపాల్‌నాయక్ లు తెలిపారు. గురువారం పసుల సైదులుకు నియామకపత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడు సరైన గుర్తింపు ఉంటుందని అన్నారు. సైదులు నియామకంతో పార్టీ మరింత పుంజుకుంటుదని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సైదులు మాట్లాడుతూ నాపై నమ్మకంపై ఈ బాధ్యతను అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీను, బుచ్చయ్య పాల్గొన్నారు.

## డప్పు కళాకారుడిని సన్మానం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** డప్పు కళాకారుడు అమరవరపు సతీష్‌ను బేతవోలు సర్పంచ్ వట్టికూటి నాగయ్య గౌడ్ ఘనంగా సన్మానించారు. గురువారం మండలంలోని అప్పన్నపేటలో గ్రామానికి చెందిన డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ ను సన్మానించి మాట్లాడారు. గతకొన్ని సంవత్సరాలుగా అంతరించిపోతున్న తెలంగాణ మట్టి కళారూపమైన డప్పు, కళారంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నూతన ఒరవడికి కృషి చేస్తూ మహిళకు డప్పు శిక్షణ ఇచ్చి సూర్యాపేట జిల్లాకు కళారంగంలో తీసుకవచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇట్టిమల్ల ఏడుకొండలు, బెల్లంకొండ వీరయ్య, యరమళ్ల వెంకటేశ్వర్లు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## కుక్కల సామూహిక హత్య నివారణపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** కుక్కలపు చంపడం చట్టవిరుద్ధమని పశువైద్యాధికారి డాక్టర్ రవినాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య సమక్షంలో గ్రామపెద్దలకు, వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. కుక్కల నియంత్రణకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఎ, బి, సి ప్రొగ్రామ్‌ను ప్రజలకు వివరించారు. కుక్కలను చంపడం రేబిస్ నివారణకు పరిష్కారం కాదని, టీకాలు వేయడం, బాధ్యతయుత సంరక్షణే సరైన మార్గమని అన్నారు. కోతుల బెడద నివారణకు గ్రామపెద్దలే పట్టించి ఆడవులలో వదిలివేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుగులోతు నాగేశ్వరరావు, అంగన్‌వాడీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## అధికారులు న్యాయం చేయాలి

### బాధితురాలు వెన్న పూలమ్మ అభ్యర్థన



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తన భూమిపైకి రాకుండా అడ్డుపడుతున్న వారిపై తగు చర్యలు తీసుకొని పోలీసులు, రెవెన్యూ అధికారులు నాకు న్యాయం చేయాలని పెన్‌పహాడ్ మండలం చీదెళ్ళ గ్రామానికి చెందిన బాధితురాలు వెన్న పూలమ్మ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తనకు వివాహ సమయంలో తన తల్లిదండ్రులైన మందడి శ్రీరాంరెడ్డి కుప్పిరెడ్డిగూడెం గ్రామంలో గల య.120గుంటల భూమిని పసుపు కుంకుమల కింద ఇచ్చారని వివరించారు. ఆ తర్వాత మరో రెండు ఎకరాల భూమిని కుప్పిరెడ్డిగూడెం గ్రామంలో కొనుగోలు చేసినట్లు తెలిపారు. మూడున్నర ఎకరాల భూమిని కౌలుకు ఇచ్చి జీవనం కొనసాగిస్తున్నట్లు చెప్పారు. సర్వే నంబర్‌లోని 119లో య.220గుంటలు ఉండగా, మరో సర్వే నంబర్‌లో య.130గుంటల భూమి ఉందన్నారు. తనకు సంతానం లేకపోవడంతో తన చెల్లెలు కుమారుడిని దత్తత తీసుకొని వివాహం చేసుకున్న నాటి నుండి మా తమ్ముళ్లు అయిన మందడి గోపాల్‌రెడ్డి, మందడి పద్మారెడ్డి భూమి వద్దకు రాకుండా కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు అన్ని ఆధారాలు చూపించిన పట్టించుకోవడంలేదని బోరున విలపించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి స్పందించి న్యాయం చేయాలని కోరారు. అధికారులు స్పందించకపోతే మానవ హక్కుల కమీషన్‌లో ఫిర్యాదు చేస్తానన్నారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగి 'భిక్షపతి'కి ఘనంగా సన్మానం



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** విద్యుత్ రంగంలో అంకితభావంతో సేవలందిస్తూ, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన తుర్కపల్లి మండలం విద్యుత్ శాఖ ఏఈ బత్తిని భిక్షపతిని గురువారం ఘనంగా సన్మానించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ చేతుల మీదుగా ఆయన 'జిల్లా ఉత్తమ ఉద్యోగి' పురస్కారాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, భిక్షపతి స్వగ్రామమైన దాతరుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో ఆయనను శాలువాలతో కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ దివ్య, వార్డు మెంబర్లు బత్తిని కాటంరాజు, ముదిగొండ నరేష్, మేడబోయిన స్వామి, నమిలే చంద్రయ్య, భాగ్యమ్మనరసింహ, మేకల బాలమణి శ్రీశైలం, శ్రావణిచంద్రశేఖర్, లక్ష్మి పాల్గొన్నారు.

## రాష్ట్రంలో తుగ్లక్, హిట్లర్ కలగలిపిన పాలన

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



**ప్రజాపక్షం/కోదాడ:** 14 సంవత్సరాలు అలుపెరగని పోరాటం చేసి గాంధీజీ అహింస సిద్దాంతంతో సబ్బండ వర్గాలను ఏకతాటిపై నడిపింనప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కెసిఆర్‌ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ స్పష్టం చేశారు. గురువారం కెసిఆర్‌కు సీట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ కోదాడ ప్రధాన రహదారిపై నెలకొన్న గాంధీ విగ్రహనికి ముఖ్య నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలకు తరతమ్య బేధాలు లేకుండా సామాజిక న్యాయం జరగాలనే లక్ష్యంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే అందుకు భిన్నంగా గాంధీ వారసులమని చెప్పుకునే సోనియమ్మ రాహుల్‌గాంధీ నేతృత్వంలోని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కుతుందని విమర్శించారు. తుగ్లక్, హిట్లర్ లక్షణాలు కలిగిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉందన్నారు. నడిరోడ్డుపై హత్యలు, వేలకోట్ల స్కాములు, దొడ్డిదారినఅవినీతి సంపాదనలతో రాష్ట్రం అన్ని రంగాల్లో దివాలా తీసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు ఎస్‌కె నయీం, సుంకర అజయ్‌కుమార్, శెట్టి సురేష్ నాయుడు, చింతల నాగేశ్వరరావు, కర్ల సుందర్ బాబు, గొర్రె రాజేష్, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణానికి బాల్య వివాహాలు హానికరం




**ప్రజాపక్షం/మోతె :** బాల్య వివాహాలు సమాజ నిర్మాణానికి హానికలిగిస్తాయని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి కోఆర్డినేటర్ గుద్దేటి వెంకన్న అన్నారు. గురువారం మండల పరిధిలోని గోపతండ, నర్సింహాపురం, ఊర్లుగొండ గ్రామాలలో జరిగిన బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మేనరికం పేరుతో ఆస్తులను దక్కించుకునే ప్రయత్నంలో చిన్న పిల్లలను వయస్సులో సగం తేడా ఉన్న వారికి ఇచ్చి పెళ్లిలు చేయడంతో పిల్లల జీవితంతో ఆటలాడవద్దని చెప్పారు. సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మొక్క వెంకటేశ్వర్లు, భూక్యా ఉప్పయ్య, గ్రామ కార్యదర్శి బక్కయ్య, పారా లీగల్ వాలంటీర్లు పల్లెల లక్ష్మణ్, కృష్ణవేణి, క్లస్టర్ ఉపాధ్యాయులు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

## వార్డు ప్రజలకు అండగా ఉంటాం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** వార్డు ప్రజలకు అండగా ఉంటాం ఆశీర్వదించి గెలిపించాలని 45వ వార్డు బిఆర్‌ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి గండూరి పావని కృపాకర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రెండో రోజు గురువారం నామినేషన్ దాఖలు చేసి మీడియాతో మాట్లాడారు. వార్డు ప్రజలకు ఏ ఆపద వచ్చినా 365 రోజులు వార్డు ప్రజల సమస్యలే ధ్యేయంగా అహర్నిశలు పాటుపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా ఈ పర్యాయం కూడా మీ అమూల్యమైన ఓట్లతో వార్డును అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు.

## చిరుధాన్యాల ఉత్పత్తులపై యువతులకు, మహిళలకు శిక్షణ




**ప్రజాపక్షం/గరిడేపల్లి:** చిరుధాన్యాల వల్ల కలిగే లాభాలు, చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేసుకుని మన ఆరోగ్యం కోసం ఆహారంలో భాగంగా ఉపయోగించుకోవాలని కృషి విజ్ఞాన గృహ విజ్ఞాన శాస్త్రవేత్త సుగంధి, కెవికె ఇన్‌ఛార్జి ప్రొగ్రామ్ కోఆర్డినేటర్ డి.నరేష్ లు అన్నారు. గురువారం మండల పరిధిలోని గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో చిరుధాన్యాల ఉత్పత్తులపై యువతులకు, మహిళలకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు మొదలైన వాటి పోషక విలువలు తెలియజేసి వాటితో వివిధ రకాల విలువాధారిత ఉత్పత్తులైన బిస్కెట్, కేక్, లడ్డు, మురుకులు తయారీ విధానాలపై అవగాహన కల్పించారు. కెవికె శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్, అక్షిత్, హుజూర్‌నగర్ మహిళ మండలి అధ్యక్షురాలు అరుణ, లలిత, కంప్యూటర్ టీచర్స్, 35 మంది మహిళలు, యువతులు పాల్గొన్నారు.

## వార్డు కౌన్సిలర్లుగా పోటీ చేస్తున్న వూర రామ్మూర్తి యాదవ్ దంపతులు




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక 33వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్‌గా నామినేషన్ దాఖలు చేసినట్లు ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు. 46వ వార్డులో తన సతీమణి అడ్వకేట్ వూర గాయత్రి పోటీ చేస్తున్నట్లు చెప్పారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో డాక్టర్ వూర గాయత్రి రామ్మూర్తి యాదవ్ దంపతులు కౌన్సిలర్లుగా నామినేషన్లు వేరు వేరుగా వేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కౌన్సిలర్లుగా గెలిపిస్తే వార్డుల ప్రజలకు ఉచితంగా వైద్య సౌకర్యం అందజేస్తామని, మహిళలకు గర్భసంచి క్యాన్సర్ రాకుండా ఉచితంగా వ్యాక్సిన్ చేస్తామని చెప్పారు.

## ఉత్తమ అధికారిగా తహాశీల్దార్ సూరయ్య



**ప్రజాపక్షం/చింతలపాలెం :** చిన్నతనం నుండే అనేక కష్టనష్టాలను అధిరోహించి ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని చింతలపాలెం తహాశీల్దార్‌గా పనిచేస్తున్న సోమపంగు సూరయ్య ఉత్తమ తహాశీల్దార్‌గా పురస్కారం పొందడం నేటి యువతరానికి ఆదర్శమని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. గురువారం ఆయన బృందం ఆధ్వర్యంలో గౌరవపూర్వకంగా తహాశీల్దార్ కార్యాలయంలో కలిసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బొర్ర బిక్షపతి మాదిగ, వెల్పుల సూరన్న, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, గొల్లపూడి రాకేష్, బాలచంద్రుడు, చిలక యేసు, రామారావు, గోపి పాల్గొన్నారు.

## అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

**ప్రజాపక్షం/చిట్యాల:** ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల కోసం నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటికి చెందిన 12 వార్డులకు 10 మంది అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ గురువారం ప్రకటించింది. జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు అభ్యర్థులతో కూడిన ప్రకటనను నేడు విడుదల చేశారు. అభ్యర్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 2వ వార్డుకు జడల పూలమ్మ, 3వ వార్డుకు గాలి యాదమ్మ, 4వ వార్డుకు కోనేటి ఎల్లయ్య, 5వ వార్డుకు గుండెబోయిన శ్రీలక్ష్మి, 6వ వార్డుకు జెర్రిపోతుల సత్యనారాయణ, 7వ వార్డుకు దేశపాక లత, 8వ వార్డుకు కుక్కల మోహన్, 9వ వార్డుకు ఏర్పుల పరమేష్, 10వ వార్డుకు సిలివేరు శేఖర్, 11వ వార్డుకు బొబ్బలి సందీపలు కాంగ్రెస్ నుండి రంగంలో ఉండనున్నారు. 1, 12 వార్డులకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండల పరిధిలోని చౌళ్ల రామారం గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పంగ యాదగిరి, గూడెల్లి భాస్కర్, పంగ సోమన్న, పంగ వెంకటేష్ ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి, గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పలువురిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మందుల సోమన్న పాల్గొన్నారు.

## గౌడ యువజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో సన్మానం



**ప్రజాపక్షం/రామన్నపేట** : నీర్నేముల గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఇటీవల గెలుపొందిన పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ గౌడ్, అదేవిధంగా రామన్నపేట వార్డు నెంబర్ గెలుపు పొందిన సుర్వి హరిబాబు గౌడ్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుర్వి సత్యం గౌడ్, సుర్వి మల్లేష్ గౌడ్, సుర్వి లింగ స్వామి గౌడ్, సుర్వి రమేష్ గౌడ్, సుర్వి సురేష్ గౌడ్, సుర్వి సతీష్ గౌడ్, సుర్వి నరేష్ గౌడ్, సుర్వి నవీన్ గౌడ్, సుర్వి రాకేష్ గౌడ్ పాల్గొన్నారు.

## సర్పంచికి సన్మానం

**ప్రజాపక్షం/రామన్నపేట** : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామసర్పంచ్ గర్ధాస్ విక్రమ్‌ను 197778 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు సన్మానించారు. పూర్వవిద్యార్థి దామోదర్ కుమారుడు గర్ధాస్ విక్రమ్ గ్రామసర్పంచ్‌గా గెలిచిన ఆనందంలో మల్లం ఆగయ్య, మందడి విద్యాసాగర్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు శివగల్ల నరసింహ, శ్రీ పాద చంద్రశేఖర్, అమినొద్దిన్, నల్ల గోపాల్, గర్ధాస్(చింతకింది)దామోదర్ సన్మానం చేసి అభినందనలు తెలిపారు.



## బిసిలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు ఇవ్వండి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రస్తుతం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు జనాబా దామాషా ప్రకారం టికెట్లు ఇవ్వాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. గురువారం ఆయన టీపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసి మాట్లాడారు. స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారని, ఇప్పుడు హడావుడిగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తూ బీసీలకు అన్యాయం చేయవద్దని అన్నారు. రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు ఇవ్వడం వీలు కాకపోతే పార్టీ తరుపున బీసీలకు 42శాతం టికెట్లు కేటాయిస్తామని గతంలో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ తీరా ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ఆ ప్రస్తావన గురించి మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం ముత్యంగౌడ్, బహుజన విద్యార్థి సమితి అధ్యక్షుడు రవి కిరణ్, బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్‌చార్జి గోదా రవీందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా మారని రైతుల తలరాతలు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పాలక ప్రభుత్వాలు మారినా రైతుల తలరాతలు మారడం లేదని ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యుడు వస్కుల మట్టయ్య ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కమిటీ సమావేశం గుడుగుంట్ల మారయ్య అధ్యక్షతన మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 55లక్షల మంది రైతులు 1.20కోట్ల ఎకరాల్లో సాగు చేస్తున్నారని అన్నారు. ప్రధాన పంటలైన వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి పంటకు సరైన మద్దతు ధర లభించక రైతులకు ఎల్లడం లేదన్నారు. నేటికి 20లక్షల ఎకరాలు భూభారతి రికార్డుల్లో నమోదు కాలేదన్నారు. అదేవిధంగా కౌలు రైతులకు రుణమాఫీ, రుణాలు ఇవ్వలేదన్నారు. నూతన విత్తన చట్టం వ్యాపారులకు చుట్టంగా మారిందని వాపోయారు. పాలక ప్రభుత్వాలు రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని అన్నారు. సమావేశంలో నాయకులు ధీరావత్ రాములునాయక్, హాతీరాంనాయక్, నగేష్, బాబు పాల్గొన్నారు.

## పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేయాలి!



**ప్రజాపక్షం/హాలియా:** మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ రాష్ట్ర సమితి పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గురువారం హాలియాలోని మాజీ ఎమ్మెల్యే భగత్ క్యాంపు కార్యాలయంలో హాలియా, నందికొండ మున్సిపాలిటీలలోని ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ రెండు మున్సిపాలిటీలలో ఉన్న 24 కౌన్సిలర్లను మన పార్టీ అభ్యర్థులు గెలిచేందుకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఇందుకోసం అన్ని వార్డులకు ఇన్చార్జిలను నియమిస్తున్నట్లు వారు పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసి వారి గెలుపుకు కృషి చేయాలని సూచించారు.ఈసమావేశంలో పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, సంపత్, సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఇఒ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారం పురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం డిఈఓ సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థుల వద్దకు వెళ్ళి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల పట్ల ఎలాంటి అపోహలు, భయాలు లేకుండా ఇష్టంగా చదివి పరీక్షలు విజయవంతంగా రాయాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలలో సి గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి వారు కూడా ఉత్తీర్ణులు అయ్యే విధంగా చూడాలని తెలిపారు. ఈ సంవత్సరం పదవ తరగతిలో జిల్లాలోనే సీతారంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలవాలని అన్నారు. ఆయన వెంట మండల విద్యాధికారి అగ్గి రాములు, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, ఆర్పీలు రవి, వెంకన్న, నరేందర్, వెంకన్న, సిఆర్‌పి లింగయ్య తదితరులు ఉన్నారు.

## స్టడీ మెటీరియల్ పంపిణీ



**ప్రజాపక్షం/త్రిపురారం:** మండలంలోని త్రిపురారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సాక్షి దినపత్రిక ఆధ్వర్యంలో మెటీరియలను గురువారం ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,నాతి రమేష్ అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఉచితంగా స్టడీ మెటీరియల్ను పంపిణీ చేయడంఅభినందనీయమన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్ వీరారెడ్డి,వి.శ్రీనివాస్,తీగల వెంకన్న,విష్ణు కుమార్,వెంకట్, శ్రీనివాస్,జానకమ్మ,గీత తదితరులు పాల్గొన్నారు.

## పులి సంచారం అప్రమత్తం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలో గత 12 రోజులుగా పెద్దపులి సంచరిస్తూ రైతులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందని గురువారం ఉదయం తీర్మలాపురం గ్రామం మీదుగా కొండాపూర్, శ్రీనివాసపూర్ పీర్లపల్లి అడవులవైపు పెద్ద పులి ప్రయాణించిందని ఆయాగ్రామల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అటవీశాఖ అధికారులు, రక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య కోరారు. తీర్మలాపురం, కొండాపూర్, శ్రీనివాస్ పూర్ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో బావుల వద్ద ఉండకూడదని, ఎంత వీలైతే అంత తొందరగా పనులు ముగించుకొని ఇంటికి చేరుకోవాలని ప్రజలను కోరారు. ఫారెస్ట్ అధికారులు, ప్రజాప్రతినిధులు పులి బారినుంచి కాపాడి, భరోసా కలిపించాలని తెలిపారు.

## సర్పంచ్‌ల సమస్యలపై పోరాడుతా

**ప్రజాపక్షం/బొమ్మలరామారం** : సర్పంచ్‌ల సమస్యలపై ప్రతిక్షణం పోరాడుతానని నూతనంగా ఎన్నికైన సర్పంచుల పోరం మండల అధ్యక్షులు సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్పంచులు అంత గ్రామ అభివృద్ధి పై ప్రతిక్షణం పాటుపడాలని ఆయన సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్లు అంతా కష్టపడాలని ఆయన అన్నారు. తనపై నమ్మకంతో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులుగా అవకాశం కల్పించిన సర్పంచుల అందరికీ ముఖ్యంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## క్రీడలు స్ఫూర్తిని నింపుతాయి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంచడమే కాక జీవితంలో గెలవాలనే తపన, స్ఫూర్తిని నింపుతాయని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి సంసాద్ ఖేల్ మహోత్సవం 2025/2026 క్రీడా ఉత్సవాల్లో భాగంగా జనవరి 27, 28 తేదీల్లో కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలో పలు మండలాల నుండి యువకులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని పోటీ తత్వాన్ని పాదుకొలిపారని చెప్పారు. గెలుపొందిన జట్టులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ముద్దం హరీష్ యాదవ్, రాజు యాదవ్, మాజీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీ నెరవేర్చిన సర్పంచ్



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** సర్పంచ్ ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలాన్ని చదును చేస్తున్నట్లు సర్పంచ్ శివారెడ్డిగూడెం సర్పంచ్ బొక్క మల్లారెడ్డి తెలిపారు. ప్రభుత్వ స్థలం అనుమతి కోసం ఉన్నతాధికారులను ఒప్పించి ప్రజల ఆకాంక్షల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన గురువారం తెలిపారు. ప్రభుత్వ స్థలం తిరుమల ఏనె దగ్గర భూమి కేటాయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిలుకల సంతోష్ యాదవ్, మాజీ సర్పంచ్ ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు కందాడి విజయలక్ష్మి విష్ణువర్ధన్ రెడ్డి, నారి పద్మ, చిలుకల గీత శివ యాదవ్, గంగిరెడ్డి సందీప్ రెడ్డి, రైతు నాయకులు సరసాని వెంకట్ రెడ్డి, వారాల నవీన్ రెడ్డి, ఎరవోల రమేష్, బొక్క రామకృష్ణారెడ్డి, దొంతులమోని భగవాన్, నారి మహేష్ పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** గ్రామపాలనా అధికారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం సభ్యులు తెలిపారు. అధ్యక్షులుగా యం ఆదిత్య, ఉపాధ్యక్షులుగా పి పిచ్చమ్మ, ప్రధాన కార్యదర్శిగా ఆర్ మధుబాబు, కోశాధికారిగా జి సంధ్య, గౌరవ సలహాదారులుగా గురుస్వామి, గౌరవ సభ్యులుగా యాదగిరి, చంద్రకళలు ఎన్నికయ్యారు.

## సిఎం కప్ క్రీడా పోటీలు



**ప్రజాపక్షం/చింతలపాలెం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిఎం కప్ 2025/26 కార్యక్రమంలో భాగంగా గురువారం మండల స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్ క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు. మండల పరిధిలోని మూడు క్లస్టర్లకు చెందిన క్రీడాకారులతో ఈ పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ రామచంద్రరావు, ఎస్ఐ సందీప్‌రెడ్డి, ఎంపిఓ భూపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోర్తాల సీతారెడ్డి, గ్రామ సర్పంచ్ కందుల రాంకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



**ప్రజాపక్షం/త్రిపురారం:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సీఎం కప్ క్రీడలను ఎంపీడీవో కే విజయ్ కుమారి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇచ్చి ముందుకు సాగాలని ఆమె కోరారు. గ్రామీణ క్రీడాకారులలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సీఎం కప్ దోహదపడుతుంది అన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ఫీడ్ కరుణాకర్ రెడ్డి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గీతా మందిరం బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణంలోని శ్రీమద్భగవద్గీత మందిర 28వ వార్షిక బ్రహోత్సవముల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్ పాల్గొన్నారు.గీతామందిర వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలకు తన వంతుగా ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి,మందిర అధ్యక్షులు మంచుకొండ సోమయ్య పాల్గొన్నారు.

## నేటి నుండి మండలస్థాయి క్రీడాపోటీలు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** నేటి నుండి సిఎం కప్ మండల స్థాయి క్రీడాపోటీలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభం కానున్నాయని మండల ఎంపిడిఓ పి ఝాన్సీ తెలిపారు. ఈ పోటీలకు హాజరై తమ క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. పాల్గొనదలచిన వారు తమ పేరును నమోదు చేసుకోవడానికి పిఈటి లొడంగి సైదులును సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ బాలు నాయక్, వివిధ పాఠశాలల పిఈటిలు పాల్గొన్నారు.

## బాల్య వివాహ విముక్తు ప్రచార రథం పోస్టర్ విడుదల



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** అశ్రీత స్వచ్ఛంధ సంజస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో లైన్ డిపార్ట్మెంట్స్ సహకారంతో బాల్య వివాహల నిర్మూలనకై ఏర్పాటు చేసిన బాల్య వివాహ విముక్తు ప్రచార రథం పోస్టర్స్ విడుదల కార్యక్రమం చేపట్టారు. గురువారం నార్కట్ పల్లి ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో గ్రామ ప్రజలు,అంగన్వాడీ టీచర్స్ పోస్టర్స్ విడుదల చేశారు. 100 రోజుల బాల్య వివాహ విముక్త భారత్ కాంపెయిన్‌లో భాగంగా అశ్రీత సంజస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహకారంతో బాల్య వివాహ విముక్త రథ యాత్ర" చేపట్టడం అభినందనందనీయమన్నారు. సర్పంచ్ జెర్రీ పోతుల భరత్,ఉప సర్పంచ్ శిరీష ప్రవీణ్,వార్డ్ మెంబెర్స్, పంచాయతీ సెక్రటరీ సుభాన్ ఉద్దీన్,ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత,అంగన్వాడీ టీచర్స్ గ్రామ ప్రజలు,అశ్విత ఎన్‌జిఓ సోషల్ వర్కర్ ఝాన్సీ,డిసిపియు సిబ్బంది రేవతి,అంగన్వాడి టీచర్స్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు సిట్ నోటీసులు కాంగ్రెస్ కక్ష సాధింపులే



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి అయిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు సిట్ నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలేనని మిర్యాలగూడ మున్సిపాలిటి సమన్వయకర్త, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లమోతు భాస్కర్‌రావులు ఆరోపించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపిన మాజీ సీఎం కేసీఆర్ ప్రజలు గర్వించేలా పాలన అందించిన విషయాన్ని గుర్తు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల నుంచి బ్రహ్మాండమైన స్పందన లభిస్తుందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. అనంతరం మున్సిపాలిటీలో పోటీ చేసే 32 వార్డుల అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నల్లమోతు సిద్దార్థ, దుర్గంపూడి నారాయణరెడ్డి, కుందూరు వీరకోటిరెడ్డి, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, సోముసైదిరెడ్డి, ఆంగోతు హాతీరాంనాయక్, తిరందాసు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** విద్యతో పాటు క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెతికిస్తాయని నకిరేకల్ మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్ పేర్కొన్నారు.గురువారం నకిరేకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో మండల,పట్టణ స్థాయి సీఎం కప్ 2025/26 క్రీడలను ఘనంగా ప్రారంభించారు.ఈపోటీల్లో కబడ్డీ,వాలీబాల్,కోకోతో పాటు వివిధ అథ్లెటిక్స్ విభాగాలకు చెందిన క్రీడలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు , మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్,మండల విద్యాధికారి మేక. నాగయ్య, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు సత్యవతి స్థానిక ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు విద్యాసాగర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఐఎంఏ సభ్యత్వం నమోదు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి బ్రాంచ్ ఆధ్వర్యంలో నూతన సభ్యత్వం నమోదు ముమ్మరంగా కొనసాగుతుందని నూతన అధ్యక్ష డాక్టర్ రమేష్, తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ సిహెచ్ పుల్లారావులు తెలిపారు.నూతన సభ్యత్వం నమోదు కార్యక్రమం గురువారం ప్రారంభంచారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌లో సభ్యత నమోదుతో నూతన డాక్టర్లకు కావలసిన మెడికల్ వసతులు,సౌకర్యాలు తెలుసుకోవటం, సదస్సులకు వెళ్లే సమాచారాన్ని మెడికల్ క్యాంపు నిర్వహించడంలో భాగస్వాములుగా చేయడంజరుగుతుందన్నారు,వ్యక్తిగతంగా హాస్పటల్ పరంగా ఏదైనా కష్టం వచ్చినప్పుడు వాళ్ళని ఆదుకోవడం,అసోసియేషన్ ద్వారా నిర్వహించే స్కీమ్స్‌లో వాళ్లను మెంబర్‌గా చేసి వాళ్ళ కుటుంబాలకు పరోక్షంగా సహాయాన్ని అందించడం లాంటివి ఐఎంఏ చేస్తుందన్నారు.నూతనంగా అసోసియేషన్‌లో జాయిన్ అయినటువంటి తిప్పర్తి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవనీతను డాక్టర్ విజయ్,డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ జార్జ్,డాక్టర్ అనిత రాణి,డాక్టర్ అరుంధతి, డాక్టర్ రాజేశ్వరి,డాక్టర్ కీర్తి లు అభినందించారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం



**ప్రజాపక్షం/హాలియా:** హాలియాలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ దేవి కళ్యాణం వైభవంగా నిర్వహించారు.హాలియాలోని సాగర్ ఎడమ కాల్వ పై గల శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణాన్ని గురువారం శివవీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపించారు.వందల సంఖ్యలో మహిళా భక్తులు కళ్యాణాన్ని కలిగించే తరలివచ్చారు. కళ్యాణ అనంతరం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## నాణ్యత ప్రమాణాలను పాటించాలి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మండలంలోని అమ్మనబోల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన త్రిపుర పెట్రోల్ బంక్‌ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం ప్రారంభించారు.ఈసందర్భంగా బంక్ యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి మౌలిక సదుపాయాల ఏర్పాటు ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు.అదేవిధంగా నాణ్యత ప్రమాణలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత,మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య,స్థానిక సర్పంచ్ కొంపల్లి సైదులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోపాలమిత్ర పశువైద్య శిబిరం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని జప్తివీరప్పగూడెం గ్రామంలో గురువారం గోపాలమిత్ర పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 120కు పైగా గేదెలకు చూడి పరీక్షలు నిర్వహించి చికిత్స అందించి మందులు పంపిణి చేశారు. అదేవిధంగా 65 దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. కార్యక్రమంలో సర్పంచ్ అందుగుల వెంకటయ్య, ఉపసర్పంచ్ పేలపోలు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ చలపతిరావు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు, తుంగపాడు పశువైద్యాధికారి డాక్టర్ చింతా జ్ఞానేశ్వర్ ప్రసాద్, మండలాల పశువైద్యాధికారులు దుర్గారమాదేవి, సందీప్ కుమార్, నాగేందర్ తదితరులు ఉన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ల అందజేత



**ప్రజాపక్షం/నల్గొండ టౌన్ :** ఫోన్ పోయిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని టూ టౌన్ సిఐ రాఘవరావు సూచించారు. నల్లగొండ డిఎస్‌పిఆదేశాల మేరకు టూ టౌన్ పోలీసులు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించి 32 ఫోన్లను గురువారం బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా టూ టౌన్ సీఐ రాఘవరావు రైల్వే స్టేషన్,బస్ స్టేషన్,ఆసుపత్రులు సహా వివిధ ప్రాంతాల్లో కోల్పోయి న 32 మొబైల్ మొబైల్ ఫోన్లు రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. సుమారు రూ.6 లక్షలు విలువగల ఉంటుందని ఫోన్ పోయిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో టూటౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సైదులు,ఏఎస్ఐ ఉమా,హెడ్ కానిస్టేబుల్ రాజు, శంకర్,బాలకోటి సిబ్బంది ఉన్నారు.

## సిఎం కప్ మండల స్థాయి క్రీడలు

**ప్రజాపక్షం/గుండాల;** సిఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 30, 31 తేదిలలో నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో చంఢీరాణి గురువారం తెలిపారు. వివిధ క్లస్టర్లలో గెలుపొందిన క్రీడాకారులకు మండల స్థాయిలో అండర్18 బాలురు, బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, యోగా క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని క్లస్టర్స్ సంబంధించి ఇంచార్జీలు సకాలంలో క్రీడా జట్లతో హజరుకావాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి అగ్గిరాములు, వ్యాయామ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు నోటీసు అంటే తెలంగాణకే నోటీస్

**ప్రజాపక్షం/మర్రిగూడ:** స్వరాష్ట్ర స్వప్నాన్ని సహకారం చేసి దశాబ్ద కాలం పాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన చరిత్రాత్మక నాయకుడు కెసిఆర్ పై ఫోన్ టాపింగ్ కేసులు నమోదు చేసి నోటీసులు జారీ చేయడం తెలంగాణకే నోటీసులు జారీ చేసినట్లు అవుతుందని మాజీ ఎంపీటీసీ ఊరి పక్క సరిత నాగేష్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.ప్రభుత్వము సిగ్గుమాలిన దిగజారిన రాజకీయ కక్ష సాధింపు చర్యని మండిపడ్డారు.

## బాలికల ఆత్మరక్షణకు కరాటే ప్రయోజనకరం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** బాలికల ఆత్మ రక్షణ,శారీరక దృఢత్వం మరియు ఆత్మ విశ్వాసం పెంపొందించడానికి కరాటే శిక్షణ ఎంతో ప్రయోజనకరమని ప్రాథమిక పాఠశాల దామెర భీమనపల్లి ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మూడు నెలలు కరాటే శిక్షణ ఇవ్వడానికి నిపుణులైన శిక్షకులను ఎంపిక చేసింది.గురువారం హైస్కూల్ విద్యార్థులకు కరాటే శిక్షణ ఇస్తున్న మాస్టర్ నగేష్ ఆధ్వర్యంలో 5 వ తరగతి విద్యార్థులు కలిసి శిక్షణ తీసుకుంటున్నామని, విద్యార్థినిలు ఏదైనా ఆపత్కర సమయంలో తమను తాము రక్షించుకునే విధంగా కరాటే శిక్షణ తోడ్పడుతుందని, భారతదేశంలోని బాలికల సాధికారత కోసం కరాటే ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.

## నామినేషన్ల ప్రక్రియ పరిశీలన

**ప్రజాపక్షం/చండూరు:** ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని మున్సినల్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రమేష్ అన్నారు. గురువారం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రెండవ రోజు చండూరు మున్సిపాలిటీకి సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జనరల్ అబ్జర్వర్ రమేష్ , ఆర్డీవో శ్రీదేవి, జిల్లా ఎన్నికల సహాయ అధికారి కమీషనర్ మల్లేశంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా నిర్వహించాలని , నామినేషన్ దరఖాస్తూ ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని జనరల్ అబ్జర్వర్ అధికారులకు సూచించారు.

## రంజాన్,షబ్-ఏ-బరాత్‌కు ముందస్తు స్వచ్ఛత

**ప్రజాపక్షం/నకిరేకల్ :** రానున్న రంజాన్ మాసం, షబ్ ఏబరాత్ జాగారం రాత్రిని దృష్టిలో ఉంచుకుని నకిరేకల్ పట్టణంలోని స్మశానవాటికల్లో స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు.షబ్ఏబరాత్ సందర్భంగా ముస్లింలు రాత్రిపూట సమాధుల వద్ద దువా అర్పించేందుకు వచ్చే నేపథ్యంలో,కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఈవిషయాన్ని మున్సిపల్ కమిషనర్‌కు తెలియజేశారు.స్పందించిన మున్సిపల్ అధికారులు సిబ్బందిని పంపి పిచ్చిచెట్లు, కలుపు మొక్కలను తొలగించి ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని పట్టణ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఎంఏమతీన్,అజాస్,జాకీర్,సోహైల్, బబ్లూ,రఫీ తదితరులు పర్యవేక్షించారు.మున్సిపల్ కమిషనర్‌కు,సిబ్బందికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని డీఎస్పీ రాజశేఖర్‌రాజు హెచ్చరించారు. మున్సిపల్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన రెండు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా పట్టణంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ముగ్గురు సీఐల పర్యవేక్షణలో 30 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. డీజే, బాణాసంచా కాల్చడం నిషేధమన్నారు. పట్టణంలో 15 కేంద్రాలను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించామని వివరించారు. ఆ ప్రాంతాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో వంద మీటర్ల పరిధిలో నిషేదాజ్ఞలు అమలులో ఉన్నాయన్నారు. ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, వన్ టౌన్ సీఐ నాగభూషణం ఉన్నారు.

## మున్సిపాలిటిపై గులాబీ జెండా ఎగరడం ఖాయం



**ప్రజాపక్షం/దేవరకొండ;** కాంగ్రెస్ మోసపూరిత పాలన అంతంకై మున్సిపాలిటిపై గులాబీ జెండా ఎగరడం ఖాయం అని బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. దేవరకొండ మున్సిపాలిటి 4వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆసియా బేగం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫజల్, యూసఫ్, జాఫర్ వీరితో పాటు 50 కుటుంబాలు మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆయన అన్నారు. ముఖ్య నేతలు కిషన్‌నాయక్, బిల్యానాయక్, ఆంజనేయులు, ఇలియాస్‌పటేల్, కృష్ణ, అఫ్రోజ్, నాగార్జున, జైపాల్ పాల్గొన్నారు.

## హెల్త్ కేర్ వర్కర్స్‌కి హెపటైటిస్ బి వాక్సిన్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న హెల్త్ కేర్ వర్కర్స్ ఇన్ఫెక్షన్ నుంచి రక్షణ పొందేందుకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ అందజేస్తున్నట్లు పానగల్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నసేహ తబస్సుమ్ తెలిపారు. జిల్లా వైద్య శాఖ ఆదేశాల మేరకు గురువారం పానగల్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో హెల్త్ కేర్ వర్కర్లకు హెపటైటిస్ బి వాక్సిన్ అందించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అనునిత్యం ప్రజలకు వివిధ రకాల వైద్య సేవలు అందిస్తున్న హెల్త్ కేర్ వర్కర్లు వివిధ సందర్భాలలో అనుకోకుండా జరిగే ప్రమాదాలను తట్టుకునేందుకు ఈవ్యాక్సిన్ ఉపయోగపడుతుందన్నారు. రోగుల రక్తం, ఇంజక్షన్ సూదులు, శరీర ద్రవాలతో రోజు పనిచేస్తుండడం,సూదులు గుచ్చడం వల్ల వైరస్ సులభంగా సోకే ప్రమాదం ఉందన్నారు. ఇన్ఫెక్షన్ ను తట్టుకునేందుకు హెపటైటిస్ బి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈనెల 29,30 తేదీలలో హెల్త్ కేర్ వర్కర్లకు, పిహెచ్ సీ సిబ్బంది అందరికీ అందించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో హెచ్ఈఓ శ్రీనివాస్,హెల్త్ కేర్ వర్కర్లు, స్టాఫ్ నర్సు రాజేశ్వరి,ఏఎన్ఎంలు మంజుల, శిరీష,ధనమ్మ, జ్యోతి,గౌతమి, సైదమ్మ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం బెదిరింపు రాజకీయాలు మానుకోవాలి




**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో బిఆరెస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఫోన్ టాపింగ్, సీట్ విచారణకు రావాలని కేసీఆర్‌కు నోటీస్ ఇవ్వడం చాలా దుర్మార్గం, బాధాకరమని, ఈ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీలను నెరవేర్చే చేతకాక ప్రజలను మభ్యపెడుతుందని విమర్శించారు. ప్రజలకిచ్చిన హామీల గురించి అడిగితే, కేసులను బనాయించి బెదిరింపు రాజకీయాలు చేయడం మానుకోవాలని, ఎలాంటి మైండ్ డైవర్షన్ పాలిటిక్స్ చేసిన జనాలు మిమ్మల్ని వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, సర్పంచ్‌లు బద్దు నాయక్, చౌదరిపల్లి సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్, బొమ్మలరామారం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, దత్తయపల్లి మాజీ ఎంపీటీసీలు గిద్దె కరుణాకర్ పాల్గొన్నారు.

## చెరువుగట్టులో స్వామి వారి ఏకాంత సేవ

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** మండలం పరిధిలోని చెరువుగట్టు గ్రామంలో శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారికి పూర్ణాహుతి కార్యక్రమం చేపట్టి అనంతరం పుష్పోత్సవం ఏకాంత సేవలను ప్రధాన అర్చకులు శ్రీ పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో కార్యనిర్వాన అధికారి మోహన్ బాబు,ఉత్సవ కమిటీ చైర్మన్ వారాల రమేష్ ధర్మకర్తలు,ఎస్ఐ అర్చకులు సతీష్ శర్మ,శ్రీకాంత్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ప్రజాపాలన ప్రభుత్వంలో గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మ పూర్ గ్రామంలో అంగన్వాడీ భవనం, సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఘనంగా స్వాగతం తెలిపారు. అనంతరం ధర్మారం, పెద్దతండాలో ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన ఇళ్లకు గృహప్రవేశం చేయించి, సాంప్రదాయ పద్ధతిలో పట్టు వస్త్రాలు, యాట పొట్టేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న లక్ష్మ పూర్ ఉపసర్పంచ్ పార్వతి చిన్న నాయక్, వార్డు మెంబర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్ అందజేత



**ప్రజాపక్షం/మర్రిగూడ:**గత ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం పిఆర్ఆర్ ఫౌండేషన్ వారు ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్ అన్నారు.గురువారం పిఆర్ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో మండలంలోని ఎర్రగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతి గ్రామ సర్పంచ్ వల్లముల సంతోష్ చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బీఫామ్ వార్డు అభ్యర్థులు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మున్సిపాలిటీ సాధారణ ఎన్నికలలో భాగంగా పోచంపల్లి పట్టణంలోని 13 వార్డులకు గాను అధికార కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌గా పోటీ చేసే అభ్యర్థుల జాబితాను గురువారం ప్రకటించింది. 1,4,7,11వ వార్డులకు మినహా 9 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుండి బీఫామ్ పొందే కౌన్సిలర్లుగా పోటీ చేసే అభ్యర్థులు 2వ వార్డు కొండమడుగు ఎల్ల స్వామి, 3వ వార్డు రావుల జంగయ్య, 5వ వార్డు బాత్క శంకర్ 6వ వార్డు గంజి జయమ్మ గణేష్, 8వ వార్డు దేవరాయ కుమార్, 9వ వార్డు భోగభానుమతి విష్ణు, 10వ వార్డు కొయ్యడ రజిని శ్రీనివాస్ 12వ వార్డు తడక వెంకటేశ్వర్లు 13వ వార్డు సూరేపల్లి రాధిక రమేష్ లు పోటీ చేస్తున్నట్టు ప్రకటించారు.

## గ్రామ పంచాయతీ భవనానికి స్థల విరాళం - స్థల పరిశీలన

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని కుంకుడుపాముల గ్రామాభివృద్ధిలో భాగంగా, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం గ్రామానికి చెందిన యాస మల్లారెడ్డి తమ తండ్రి కీ.శే. యాస సత్తి రెడ్డి జ్ఞాపకార్థం స్థలాన్ని విరాళంగా ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా దాత ప్రకటించిన స్థలాన్ని గురువారం ఉదయం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మరియు పాలకవర్గ సభ్యులు సందర్శించారు. వీరితో పాటు గ్రామ పెద్దలు, సంఘ బంధం లీడర్స్, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్, గ్రామ ప్రజలు మరియు యువతీ యువకులు పాల్గొని స్థలాన్ని పరిశీలించారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న దాత యాస మల్లారెడ్డికి గ్రామస్తులందరి తరపున గ్రామ పాలకమండలి ధన్యవాదాలు తెలిపారు.





## మందడి సైదిరెడ్డికి పరామర్శ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఇటీవల తండ్రిని కోల్పోయిన నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,సిపిఐ సీనియర్ నాయకులు మల్లేపల్లి అదిరెడ్డి కలిసి పరామర్శించారు.వారి తండ్రి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యలకు సానుభూతి తెలిపారు.వారి వెంట శాంతి సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య,ఎఐఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్ ఉన్నారు.

## రోడ్డు మరమ్మతులు



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలోని 3వ వార్డులో గల షిలోన్ బావికి వెళ్లే రోడ్డు అసంపూర్ణంగా ఉండి రోడ్డుకి ఇరువైపులా కంపచెట్లు ఉండడంతో గ్రామస్తులు, రైతులు దారిన వెళ్లడానికి ఇబ్బందిగా లేకుండా సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మరమ్మత్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్, వార్డు సభ్యులు పైళ్ల ప్రశాంత్, జిల్లాల మల్లారెడ్డి, కందడి రామిరెడ్డి, కందడి నరసింహారెడ్డి, కందడి వెంకట్ రెడ్డి, జక్క యాకూబ్ రెడ్డి, కొల్లు నాగరాజు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం ):** గ్రామానికి చెందిన శ్యామల సాలమ్మ (70) గత 10రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. మృతురాలి కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, 6వ వార్డు మెంబర్ లోడి సోములు, లోడి మల్లయ్య (నెంబర్) సీనియర్ నాయకులు లోడి శ్రీను, మధు, లోడి పరుశురాం బీసు శ్రీహరి, నరహరి, బొడిగె రవి, విష్ణు, లోడి అంజయ్య, సూరయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా గోపా గౌడ్స్ అఫీషియల్, ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌడ సోదరుల సర్పంచ్, ఉప సర్పంచ్‌ల సన్మాన సభ యాదగిరిగుట్టలోని గ్రాండ్ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండలంలోని గొల్లగూడెం గ్రామ ఉపసర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు బబ్బురి సాయికుమార్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్న గౌడ్, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు దంతూరి కుమారస్వామి గౌడ్, జనరల్ సెక్రెటరీ బాలరాజ్ గౌడ్, కార్యదర్శి నల్ల మాస ప్రవీణ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.



# సజావుగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్



జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌ను సజావుగా నిర్వహించే బాధ్యత ప్రిసైడింగ్ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులను ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో గ్రామ పంచాయితీ ఎన్నికలను విజయవంతం చేసినట్లుగానే, మున్సిపల్ ఎన్నికలను అదే స్ఫూర్తితో విజయవంతం చేయాలని కోరారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రంలో పూర్తి బాధ్యత పిఓ పైనే ఉంటుందని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో మెటీరియల్ తీసుకున్నప్పటి నుండి పోలింగ్ పూర్తయ్యే వరకు పిఓలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాలెట్ బాక్సుల ప్రారంభం, పిఓ డైరీ తదితర అన్ని అంశాలపట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడ తప్పులకు ఆస్కారం ఇవ్వవద్దని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఓడి సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ట్రైనింగ్ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిటిఓ, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

## సవ్యంగా రాండమైజేషన్ ప్రక్రియ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలో పోలిం గ్ సిబ్బంది మొదటి రాండమైజేషన్ ప్రక్రియను సవ్యంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.గురువారం తన చాంబర్లో మొదటి రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా అధికారులతో నిర్వహించి ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 6 మున్సిపాలిటీలకు 1 కార్పొరేషన్ కు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కంప్యూటర్ ఆధారిత విధానంలో రాండమైజేషన్ ద్వారా ఎంపిక చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్ (పిఓ), ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ (ఎపిఓ), ఒక ఆఫీసర్ పోలింగ్ ఆఫీసర్ (ఓపిఓ) చొప్పున సిబ్బందిని కేటాయించేలా మొదటి రాండమైజేషన్ చేపట్టారు.జిల్లా మొత్తం 162 వార్డులకు గాను 475 పోలింగ్ స్టేషన్లకు అవసరమైన సిబ్బంది ఎంపిక పూర్తయినట్లు తెలిపారు. 20 శాతం



రిజర్వ్ సిబ్బందిని కూడా రాండమైజేషన్‌లో పొందుపరిచినట్లు చెప్పారు.ఈ విధానం పూర్తిగా పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించడం జరిగిందని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఈడీఎం దుర్గారావు హాజరయ్యారు.

# నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులకు ముప్పు



**ప్రజాపక్షం/ఆలేరు :** కేంద్రంలోని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను హరిస్తూ, వారిని యాజమాన్యాల కట్టుబానిసలుగా మారుస్తున్నాయని ఐఎఫ్టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.జనార్ధన్ తీవ్రంగా విమర్శించారు. ఈ కోడ్ల అమలును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం ఆలేరు ఆర్యవైశ్య భవన్‌లో ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె సన్నాహక సదస్సులో ఆయన మాట్లాడారు. పార్లమెంట్లో సరైన చర్చ లేకుండానే 201920లో లేబర్ కోడ్లను ఆమోదించారని, ఇవి సామాజిక భద్రతను నిర్వీర్యం చేసి కార్మికుల భవిష్యత్తును చీకటిగా మారుస్తున్నాయని అన్నారు. బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించకుంటే కార్మికుల ఉనికికే ప్రమాదమని హెచ్చరించారు. ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డొంకెన శ్రీహరి, యెలగందుల సిద్ధులు, కల్లెపు చంద్రయ్య, పంజాల మురళి, బీబీనగరం నర్సింహులు, సుంచు రాములు, సుంచు అంజయ్య పాల్గొన్నారు.

## ఉపందుకున్న నామినేషన్లు

హుజూర్‌నగర్‌లో 67

నేరేడుచర్లలో 37

మిగిలింది ఒక్క రోజే గడువు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీల తరుపున పోటీ చేయనున్న అభ్యర్థుల నామినేషన్లు దాఖలు చేయడంతో రెండవ రోజు నామినేషన్లు ఊపందుకున్నాయి. హుజూర్‌నగర్, నేరేడుచర్ల పురపాలక సంఘాలకు నిర్వహిస్తున్న 2వ సాధారణ ఎన్నికలకు 2026కు సంబంధించిన నామినేషన్ల స్వీకరణలో భాగంగా హుజూర్‌నగర్‌లో మొదటిరోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాకపోగా, రెండవ రోజు గురువారం 67 నామి నేషన్లు దాఖలు అయ్యాయి. కాగా పలువురు అభ్యర్థులు తమ నామి నేషన్లు దాఖలు చేసినప్పటికీ నేడు అభ్యర్థులు పోటీ చేయనున్న ఆయా పార్టీల గుర్తుల కేటాయింపు కోసం భిఫామ్ లతో మరో సెట్




నామినేషన్ దాఖలు చేయనున్నారు. నేడు ఒక్కరోజే నామినేషన్ల గడువు మిగిలి ఉండగా పెద్ద మొత్తంలో వివిధ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంది.

నేరేడుచర్లలో 37 నామినేషన్లు... హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మరో మున్సిపాలిటి అయిన నేరేడుచర్ల మున్సిపాలిటిలోని 15 వార్డులలో పోటీ చేసేందుకు 37 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల మొదటి రోజైన బుధవారం బిఆర్ఎస్ నుండి ఒక్క నామినేషన్ దాఖలు కాగా, గురువారం 37 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

## భువనగిరి మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జిగా మణికంఠ గౌడ్

**ప్రజాపక్షం/యాదాద్రి :** భారతీయ జనతా యువమోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్ భువనగిరి మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జిగా బూర్గు మణికంఠ గౌడ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బూర్గు మణికంఠ మాట్లాడుతూ పార్టీ నాపై నమ్మకంతో ఎన్నికల ఇంచార్జిగా నియమించినందుకు పార్టీ పెద్దలకు మోర్చా రాష్ట్రస్థాయి నాయకులకు జిల్లా అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసారి జరిగే ఎలక్షన్స్‌లో యువత క్రియాశీలకంగా పాల్గొని భాజపా చైర్మన్ కైవసం చేసుకోవాలని ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా పనిచేయాలని ఆయన అన్నారు. విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కంకణ బదులై ఎలక్షన్‌లో పనిచేయాలని ఆయన కార్యకర్తలను కోరారు.

## కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా స్వప్న

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన బలిశెట్టి స్వప్నకు గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుభాకాంక్షలు తెలియజేసిఅభినందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా నాయకత్వం మరింత బలోపేతం కావాలని,కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వంటేపాక ఏసురత్నం,పన్నాల రాఘవరెడ్డి,సకినాల రవి,లింగాల వెంకన్న,గోలిపద్మ,గండమల్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండలంలోని రామన్నగూడెం గ్రామంలోని వన నర్సరీ కేంద్రంలో గురువారం గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న ఉపాధి హామీ కూలీలతో కలిసి మొక్కల పెంపకం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్, పంచాయితీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు ఆలకుంట్ల నర్సింహ్మా, మాగి మీనాక్షి, తవిటి సైదులు, శారద నాగరాజు, ముడావత్ తనేష్, స్రవంతి పాల్గొన్నారు.

## సిపి సజ్జనార్‌కు శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/డిండి;** నూతనంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్‌ను గురువారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో బిఆర్ఎస్ వావిలికోల్ వడ్డెరగూడెం గ్రామశాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చర్లగూడ ప్రాజెక్టుకు సంబంధించిన అండర్ టర్నల్ నిర్మాణ పనులను ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోలర్ డిఈ లక్ష్మణ్ గురువారం పరిశీలించారు.కొండూరు గ్రామ శివారులోని అండర్ స్ట్రక్చర్ అండ్ సూపర్ ప్రాసెస్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డి ఈ మాట్లాడుతూ నిర్మాణంలో భాగంగా ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా నాణ్యత లోపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఇరిగేషన్ అధికారులు క్రాంతి,శ్రీధర్,నిఖిల్,ధర్మేంద్ర,శేఖర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

